# దంచి కొడుతున్న వర్షాలు.. తడిసిన ధాన్యపు రాశులు..

## ఇంకా ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రతి రోజు వర్షాలు దంచి కొడుతున్నాయి. ఈ సంవత్సరం మే నెలలో కూడా వర్షాలు పడడంతో ముందస్తుగా వేసిన పంటలు చేతికొచ్చినాయి. మణుగూరు చిన్నరాయిగూడంలో కురిసిన వర్షాలకు ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్దయింది. రైతుల నోటి కాడికి వచ్చిన పంట వర్షం బారిన పడడంతో తీవ్ర నష్టానికి గురయ్యారు. నేటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. ధాన్యాన్ని దళారులు కొనుగోలు చేసి మోసం చేసే ప్రయత్నంలో ఉన్నారు. రైతులను ముంచేందుకు గోతి కాడ నక్కలా కాచుకొని కూర్చున్నారు. అప్పుల పేరుతో పంటలను లాక్కునేందుకు సిద్ధమయ్యారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు.



# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి : డీఎస్పీ రవీందర్ రెడ్డి





**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**

డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మణుగూరు డిఎస్పి వి రవీంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఓసి టు ఓబి దుర్గ కంపెనీ లో మాదకద్రవ్యాల జోలికి పోవద్దంటూ కాంట్రాక్ట్ కార్మికులచే ప్రతిజ్ఞ చేయించారు. మాదిగ ద్రవ్యాలు దుష్ప్రభావాలు పై అవగాహన కల్పించారు. వలస కాంట్రాక్ట్ కార్మికులు నివాసం ఉండే ప్రాంతాలను పరిశీలించారు. సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహనలో భాగంగా చైతన్యం డ్రగ్స్ పై యుద్ధ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేపట్టారని తెలిపారు. దీనిలో భాగంగా మణుగూరు సబ్ డివిజన్ లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన కార్మిక యువకులు సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యసనాలు మనిషిపై తీవ్ర ప్రభావంతో నేరాల కు పాల్పడతారని తెలిపారు. వీటికి దూరంగా ఉండాలని డీఎస్పీ రవీంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**

ఆపదలో ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మణుగూరు ప్రజాభవన్ లో 26 మంది లబ్ధిదారులకు 11 లక్షల 36 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం. పేదల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక కుటుంబాలకు వెలుగులు నింపుతున్నాము" అని తెలిపారు. అలాగే "మధ్యవర్తులు అవసరం లేకుండా నేరుగా ప్రజా భవన్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఖరీదైన వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆశ్రయంగా నిలుస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు భువనగిరి సైదులు, మాజీ సర్పంచ్ తాటి బిక్షం, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, అశ్వాపురం నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, విజయ్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్,టీ. యూ. సి. ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఇల్లందు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మున్సిపల్ మేనేజర్, అంకుషావలి కు వినతి పత్రం అందజేశారు. అనంతరం టీ. యూ. సి. ఐ జిల్లా ఇల్లందు ఏరియా మున్సిపల్ జిల్లా కార్యదర్శిలు షేక్ యాకుబ్ షావలి వేముల గురునాథం మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని వివరిస్తూ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్టుగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, లేదా కనీస వేతనం 26 వేల రూపాయల వేతనాలను, ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలకు లేదా మంత్రులు ఎమ్మెల్యేల పర్యటన జరిగిన ఈ కార్మికులతో పని చేయించుకోనీ పౌడర్లు బ్లీచింగ్ చల్లించు కుంటున్నారఅని అన్నారు. ఈ కార్మికులకు పిఆర్సి, ఈపీఎఫ్ బకాయిలు, ప్రభుత్వం నుండి ఫండ్స్ ఇప్పించాలని ఎమ్మెల్యే మంత్రులకు ఇచ్చిన ఈ మున్సిపాలిటీకి ప్రభుత్వం ఫండ్స్ ఇచ్చే విధంగా చూసి కార్మికుల బకాయిలు తీర్చాలని కోరిన రెండు సంవత్సరాలు దాటిన ప్రభుత్వ సహాయాన్ని అందడం లేదు




తద్వారా కార్మికుల బకాయిలు పడి ఉన్నాయి మున్సిపల్ అధికారులు కార్మికుల వేతనాల కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇప్పటికైనా ఈ జిల్లా మంత్రులు ఎమ్మెల్యే మున్సిపాలిటీ కి కొంత ఫండ్స్ ఇచ్చే విధంగా కార్మికుల జీతాలు ప్రభుత్వమే చెల్లించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాయని కృష్ణ భారతి, వాటర్ సప్లై అధ్యక్ష కార్యదర్శులు దుర్గ మహేష్, సదా టాటా మ్యాజిక్ హెల్పర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, బండి రాజమ్మ రాజు భూలక్ష్మి బోయపోతుల వెంకన్న సిహెచ్ కుమార్ వీరస్వామి నందు మీనా సంపత్, పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుక వేలం

## 7 లక్షల 44వేల రూపాయలకు కైవసం

**బూర్గంపహాడ్, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24 :** సీజ్ చేసిన ఇసుకను బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తాసిల్దార్ ప్రసాద్ అధ్యక్షతన వేలం నిర్వహించారు. ఈ వేలం పాటకు 18 మంది వెయ్యి రూపాయల చొప్పున డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున మూడు లక్షలగా ప్రారంభమైన పాట చివరికి ఏడు లక్షల 44 వేల రూపాయలకు సారపాక కు చెందిన షరీఫ్ అనే వ్యక్తి పాడుకున్నారు. ఇటీవల కోయగూడెం పంచాయతీ పరిధిలో బ్యాచింగ్ ప్లాంట్ లో రెవిన్యూ అధికారులు ఇటీవల సీజ్ చేసిన 34 టిప్పర్ల ( 500 క్యూబిక్ మీటర్ల) 600 చొప్పున ఇసుకను తరలించనున్నారు.




# మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాటును పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ/ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో, మరియు ఇతర పెద్దలతో, 2/3 రోజుల్లో వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయు, పనుల, శిలాఫలకాల ఏర్పాటు పరిశీలన చేసిన, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు మడుగు సాంబమూర్తి, బోల్లా సూర్య%శీ%, చల్ల శ్రీనివాసరావు, ఇల్లందు హరిహర క్షేత్రం దేవాలయ చైర్మన్ గందే సదానందం, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నేతలు తాటి భిక్షం, ఆరేము కిరణ్, కొక్కు నాగేశ్వరావు, పెద్దినేని హరినాథ్ బాబు, ఎర్ర సంగి వెంకన్న, వెంకన్న సార్, సైదులు మియా, చెరుకుమల శంకర్, చనమల రామకృష్ణ, ఎనగంటి శ్రీను, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ,మరియు ఇల్లందు మున్సిపాలిటీ డి. ఈ మురళి , ఏ. ఈ అలీ , వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అధ్వానంగా ప్రధాన రహదారులు ఇబ్బంది పడుతున్న ప్రజలు



**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**

ప్రధాన రహదారులు, మరియు అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని యుద్ధ ప్రాతిపదికన గుంతలు పూడ్చాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు ప్రధాన రహదారులపై యుద్ధం ప్రకటించిన సందర్భంగా మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ ఏరియా అశోక్ నగర్ ప్రధాన రహదారిపై గుంతలను పరిశీలించారు మెయిన్ రోడ్డుపై వచ్చే వాహనా దారుల రాకపోకల ఇబ్బందులను గమనించి తక్షణమే చిత్తశుద్ధితో పాలకులు ఈ యొక్క గుంతలను మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు ఎడ్ల శ్రీనివాస్ యాదగిరి గౌడ్ గువ్వ రాంబాబు ప్రభుదాస్ బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేర్పుల సురేష్ గడదేసి మధుబాబు తాత రమణ మునిగేల శ్రీను వాయిలాల నరసయ్యకొండ వేర్పుల శంకర్ అప్పయ్య సుధా వెంకటేశ్వర్లు ముస్తఫా మునిగేల రాంబాబు ఉప్పుతల రామారావు దొడ్డ మోహన్ మూడు చందర్ వనమాల రాంబాబు యూత్ నాయకులు గుర్రం సృజన్ జక్కం రంజిత్ కుమార్ నగరపు సతీష్ ఎన్న బాను నాగారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి

### స్థానిక సమస్యలపై డిజిటల్ క్యాంపెయిన్ చేయాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**



స్థానిక ఎన్నికల ప్రకటన రానున్న నేపథ్యంలో గ్రామాలలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం పిలుపునిచ్చారు. ఈనెల 25, 26 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ దిమ్మలకు రంగులు వేయాలని జెండాలు ఎగరేయాలని నిర్ణయించారు. స్థానిక సమస్యలపై, విధ్వంసమైన రోడ్లపై డిజిటల్ క్యాంపెయిన్ చేయాలని పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికలు వెంటనే నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయండి

**-నోముల భానుచందర్**

**టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, అక్టోబర్ 24**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగిసిన దాదాపు రెండు సంవత్సరాలు కావస్తోంది అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించక పోవడం ద్వారా రాష్ట్రంలో గ్రామాల్లో ఎక్కడ పరిశుద్ధం అక్కడే పేరుకుపోయిన దుస్థితి ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందని రిజర్వేషన్ సమస్యను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేసి, లేదంటే పాత పాత పద్ధతిలోనైనా ఎన్నికలు వెంటనే నిర్వహిం చాలని వారు రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. గ్రామలు అభివృద్ధి చెందిన అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అప్పుడే ఈ దేశం అభివృద్ధి పథంలో ముందు సాగుతుందని అయన అన్నారు. ఎన్నికలు నిర్వహించకపోడం ద్వారా గ్రామ పంచాయతీలకు రావలసిన రాష్ట్ర, కేంద్ర నిధులు రాకపోవడం ద్వారా గ్రామాల్లో సరియైన లైట్లు, బ్లీచింగ్, కాలువ పనులు అనేక సమస్యలతో గ్రామాలు ఉన్నాయి కానుక స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం వారు కోరారు.

